# మిధునరాశిఫలితములు

మృగశిర:3,4 పాదములు
ఆరుద్ర:1,2,3,4పా॥పునర్వసు:1,2,3పా



| | | | | | |
|---|---|---|---|---|---|
| ఆదాయం | - | 2 | వ్యయం | - | 11 |
| రాజపూజ్యం | - | 2 | అవమానం | - | 4 |

వీరికి సెప్టెంబరు 12 వరకు గురుడు 4ట సువర్ణమూర్తి. తదుపరి 5ట లోహ మూర్తి. శని వత్సరమంతయు 7ట తామ్రమూర్తి, ఆగష్టు 17 వరకు రాహువు 3ట, కేతువు 9ట లోహమూర్తులు తదుపరి రాహువు 2ట, కేతువు 8ట సువర్ణమూర్తులు.

ఈ రాశివారికి గురుడు వత్సరాది నుండి సెప్టెంబరు 12 వరకు కన్యారాశి లోను, తదుపరి వత్సరమంతయు తులారాశిలోను సంచరించును. శని వత్సరాది నుండి జూన్ 19 వరకు ధనూరాశి యందు, జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వక్రముచే వృశ్చికము నందు అక్టోబరు 26 నుండి వత్సరాంతము వరకు ధనూరాశి సంచారము. రాహువు ఆగష్టు 17 వరకు సింహరాశి యందు 17 నుండి సంవత్సర మంతయు కర్కాటకరాశి యందు, కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు కుంభరాశి యందును, తదుపరి వత్సరాంతము వరకు మకరరాశి యందును సంచరించును. గురుని అర్ధాష్టమ సంచారం మాతృమూలక క్లేశములు, సుఖలోపం తదుపరి వత్సరాంతము వరకు తులారాశి సంచారం, సంపదలను, పుత్రమూలక సుఖం. శని సంవత్సరాది నుండి జూన్ 19 వరకు సప్తమరాశిలో సంచారం, ధైర్యం తదుపరి జూన్ 20 నుండి అక్టోబరు 25 వరకు వక్రముచే షష్ఠరాశి సంచారం ధనలాభమును, తదుపరి అక్టోబరు 26 నుండి వత్సరాంతము వరకు ధనూరాశి సంచారం ధైర్యము, వత్సరాది నుండి ఆగష్టు 17 వరకు తృతీయ రాశి సంచారం. సౌఖ్యమును తదుపరి ఆగష్టు 17 నుండి ధనస్థాన సంచారం కలహం. కేతువు సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు భాగ్యస్థాన సంచారము శుభములను అష్టమ రాశిలో సంచారము పీడ. పరిశీలించగా ఈ రాశివారికి సంవత్సరాది నుండి ఆగష్టు 17 వరకు రాహు, కేతు బలములు కలవు. అందుచే వీరు ఎంతటి కార్యమునైనను సులభముగా సాధించగలరు. విద్యార్థులకు మంచి ఫలితములు. ఉపాధ్యాయులకు అధికారుల మన్ననలు. వ్యాపారస్తులకు లాభములు. వైద్యులు, న్యాయవాదులు, కళాకారులు, అఖండ ఖ్యాతి నార్జింతురు.పాడి పరిశ్రమ, ఫైనాన్స్, చేతి వృత్తులవారు, శిల్పులు, అన్ని రంగాలవారికి లాభదాయకం. రాజకీయనాయకులకు సన్మానములు. ఈ రాశి స్త్రీ-పురుషులకు వివాహములు కావలసినవారికి వివాహములు జరుగును.

ఈ రాశివారికి అదృష్ట సంఖ్య **'5'**. 1,3,6, 8 తేదీలు, సంఖ్యలు, ఆది, గురు, శుక్ర వారములు కలిసిన యోగప్రదము. సంవత్సర ప్రారంభములో గురు దోష నివారణకు శివస్తోత్ర పారాయణ, శివాభిషేకములు జరుపవలెను. ఆగష్టు నుండి రాహు, కేతు దోష నివారణకు దుర్గాస్తోత్ర పారాయణ, సప్తశతీ పారాయణలు - చేయవలయును. సుబ్రహ్మణ్యుని, దుర్గాదేవిని దర్శించవలయును.

Copyrights to Gollapudi, TTD Relangi Tangirala - Sri Hemalambi Nama Samvatsaram 2017-2018 Rasi Phalalu. Read Disclaimer.